# ACHARYA N.G. RANGA AGRICULTURAL UNIVERSITY
# AGRICET – 2009
## AGRICULTURE

**I. ఈ క్రింది ఖాళీలను సరియైన సమాధానంతో పూరింపుము** **40×1=40**

1. ఒక మొక్కలో ఫలవంతమైన పుప్పొడి రేణువులు ఉత్పత్తి కాకపోవడాన్ని..........................................అంటారు.
2. బెట్ట పరిస్థితిలో..................అమ్లము ఎక్కువ ఉత్పత్తి జరగడం వలన పంటల్లో పూత మరియు పిందె రాలడము జరుగుతుంది.
3. పొగాకు పంటను ఆశించే వేరు పరాన్న జీవి అయిన కలుపు మొక్క......................................
4. మురగని సేంద్రియ ఎరువును (Fresh) భూమిలోకలియ దున్నడము ద్వారా నత్రజని ..........................................జరుగును.
5. అరటిలో బంచిటాప్....................................పురుగును వలన వ్యాప్తి చెందుతుంది.
6. ప్రత్తిలో పొగాకు లద్దె పురుగు యొక్క రెక్కల పురుగులను ఆకర్షించుటకు ప్రత్తి చేనులో అక్కడక్కడ .................................. పంటను ఎర పంటగా వేస్తారు.
7. ఉత్పత్తి పరిమాణంలో తరచూ మారుతూ ఉండే వ్యయాలను.......................................వ్యయాలు అంటారు.
8. మల్లె .....................................కుటుంబానికి చెందినది.
9. వరిలో సాధారణముగా..................................................సంపర్కము జరుగుతుంది
10. కేసరావళిజ కన్నా అండాశయము ముందుగా పక్వానికి వచ్చు పరిస్థితిని ...............................................అందురు.
11. యూరియాలో నత్రజని శాతము................................................
12. అతి పెద్ద వైశాల్యమును మరియు దూరమును ఖచ్చితంగా గుర్తించుటకు..........................................సర్వేను వాడతారు.
13. మల్బరి పట్టు పురుగు శాస్త్రీయ నామము........................................................
14. పిండి పురుగులను అదుపులో వుంచగల బధనికలు..................................................
15. వంగలో పచ్చదోమ ద్వారా వ్యాప్తి చేయబడే వ్యాధి...................................................
16. వి–నాచ్ ముఖ ద్వారము వద్దగల నీటి ప్రవాహాన్ని ..........................................సూత్రము ద్వారా తెలుసుకోవచ్చు.
17. ప్రొద్దు తిరుగుడు పంటలో గింజలు నిండుగా ఏర్పడుటకు..........................సూక్ష్మపోషకము ఎక్కువగా దోహదపడుతుంది.
18. ఎర్ర భూములు..............................................శిలల నుండి ఏర్పడతాయి.
19. సరుగుడు చెట్టు యొక్క శాస్త్రీయనామము.............................................
20. వేరుశనగలో నూనె శాతం పెరుగుటకు...........................................పోషకం అవసరము.
21. పప్పుధాన్యాల వేరుబడిపెలలో గల నత్రజనిని భూమికి అందించే బాక్టీరియా పేరు.............................................
22. చీనీ పంటలో ప్రవర్ధనం....................................... పద్ధతి చేస్తారు.
23. చెఱకు పంటలో కొరడా కాటుక తెగులును కలుగజేయు శిలీంద్రము యొక్క శాస్త్రీయనామం................................
24. రబీ కాలంలో మాత్రమే సాగు చేసే అపరాల పంట.............................................
25. వరిలో తెల్లకంకి.....................................పురుగు లార్వ కలుగచేస్తుంది.
26. పురుగులను చీడలను అదుపులో పెట్టడానికి అందుబాటులో ఉన్న మరియు ఆచరణ సాధ్యమైన అన్ని ప్రక్రియలు జోడించి ఉపయోగించు పద్ధతిని .........................................అంటారు.
27. శ్రీవరి సాగులో ఒక ఎకరానికి కావలసిన విత్తన మోతాదు..................................కిలోలు.
28. పాలిచ్చే ఆవులలో మిల్క్ ఫీవర్‌కు కారణము..........................................
29. ట్రాక్టరు ఇంజను ఉష్ణోగ్రతను అదుపులో ఉంచే భాగం............................................
30. బయోగ్యాస్‌లలో గల వాయువు పేరు.............................................
31. బ్రీడర్ విత్తనంలో భౌతిక స్వచ్ఛత...........................................ఉండాలి.
32. నువ్వు పంటలో విత్తేముందు సిఫారసు చేసే గుల్మనాశకము.......................................
33. ఆముదంలో ప్రధానకాండంపై గెల వచ్చిన తర్వాత ప్రక్కకొమ్మలను తీసివేసే ప్రక్రియను.................................అంటారు.
34. వరిలో......................................ధాతులోపము మెట్టనారుమళ్ళల్లో కన్పిస్తుంది.
35. జొన్నతోపాటు మాత్రమే పెరిగే పరాన్న జీవి కలుపు మొక్క......................................

ACHIEVERS AGRICET ACADEMY

36. పర్యావరణ సమతుల్యము కొరకు అడవుల విస్తీర్ణము................................శాతంగా ఉండాలి.
37. సాగు నీటితోపాటు రసాయనిక ఎరువులను కలిపి నేలకు/మొక్కలకు అందించే పద్ధతిని .............................అని అంటారు.
38. ప్రత్తి పంటపై ముదురు ఆకులు ఎరుపు రంగులోకి ...................................పోషక లోపం వలన మారుతాయి.
39. తెల్లదోమ..........................................రంగుకు ఎక్కువగా ఆకర్షించబడుతాయి.
40. పందుల జాతులను అభివృద్ధి పరుచుటకు ఉపయోగిస్తున్న ముఖ్యమైన విదేశీ జాతి పంది.........................................

**II. ఈ క్రింది ప్రశ్నలకు 4 సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియైన సమాధానమును గుర్తించి ఆ ప్రశ్నకు ఎదురుగా ఉన్న ( )బ్రాకెట్‌లో మార్కు చేయగలరు.** **60×1=60**

1. సంకర తేజము ఈ మొక్కలలో ఎక్కువగా ఉంటుంది ( )
ఎ) స్వపరాగ సంపర్కము జరుగు మొక్కల్లో బి) పరపరాగ సంపర్కము జరుగు మొక్కలు
సి) శాఖీయ పద్ధతిలో సంపర్కము జరుగు మొక్కలు డి) జన్యుమార్పిడి ద్వారా ఏర్పడిన మొక్కల్లో

2. ఏక సంకరణములోని ................లోని జన్యు నిష్పత్తి ( )
ఎ) 3 : 1 బి) 1 : 3 సి) 1 : 2 : 1 డి) 9 : 3 : 3 : 1

3. కారుచౌడునేలలో ఎక్కువగా ఉండే లవణము ( )
ఎ) ఇనుము బి) సోడియం సి) కాల్షియం డి) మెగ్నీషియం

4. ప్రత్తిలో బొట్టు పెట్టు పద్ధతి ముఖ్యంగా పంటను ఈ పురుగుల నుండి కాపాడుతుంది ( )
ఎ) శనగపచ్చ పురుగులు బి) లద్దె పురుగులు సి) రసంపీల్చు పురుగులు డి) నులి పురుగులు

5. తేనెటీగల్లో అన్నిటి కన్నా పెద్దగా ఉండి అత్యధికంగా తేనె ఉత్పత్తి చేయు రకము ( )
ఎ) ఎపిస్ ఫ్లోరియా బి) ఎపిస్ ఇండికా సి) డామర్ బీ డి) ఎపిస్ డార్సేటా

6. ఈ సంస్థ సభ్యులకు భూమిని ఉచితంగా కాని కౌలుకు గాని ఇచ్చి ఉమ్మడిగా వ్యవసాయ పనులు చేపిస్తుంది. ( )
ఎ) ఉమ్మడి వ్యవసాయ సహకార సంస్థ బి) సమిష్టి వ్యవసాయ సహకార సంస్థ
సి) ఏక గవాక్ష సంఘం డి) సహకార పరపతి సంఘం

7. మామిడిలో బూడిద తెగులు నివారణకు వాడవలసిన మందు ( )
ఎ) కాపర్ ఆక్సీక్లోరైడ్ బి) కెరాథేన్ సి) మాంకోజెట్ డి) మెటలాక్సీల్

8. శిక్షణ మరియు ప్రదర్శన పద్ధతి ఏ రాష్ట్రంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టినారు ( )
ఎ) రాజస్థాన్,ఆంధ్రప్రదేశ్ బి) మధ్యప్రదేశ్,రాజస్థాన్
సి) ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ డి) రాజస్థాన్, ఉత్తరప్రదేశ్

9. మొక్కజొన్న గింజలను పశువుల దాణాలో ఉపయోగించినప్పుడు అత్యధికంగా లభించే పదార్థాలు ( )
ఎ) కొవ్వు పదార్థము బి) పిండి పదార్థము సి) మాంసకృతులు డి) విటమిన్లు

10. ఒక ఎకరాకు ...........................చదరపు మీటర్లు ( )
ఎ) 2500 బి) 4000 సి) 7500 డి) 10000

11. బర్డ్‌ఫ్లూ మొట్టమొదట ఏ రాష్ట్రములో కనుగొన్నారు ( )
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

12. కృత్రిమ గర్భాధారణ పద్ధతిలో వీర్యకణాలను నిల్వ ఉంచే ఉష్ణోగ్రత ( )
ఎ) $-193^{0}C$ బి) $-196^{0}C$ సి) $-196°F$ డి) $-198°F$

13. కడుపు ఉబ్బడము వ్యాధి మేతలో ఏ పదార్థము ఎక్కువగా తీసుకోవడము వలన వస్తుంది. ( )
ఎ) పప్పుజాతి పశుగ్రాసము బి) ఎండుగడ్డి సి) ఖనిజలవణ మిశ్రమము డి) ఏదీకాదు

14. నీటలో మునిగి పైకి వచ్చే కలుపు మొక్కల నివారణ ( )
ఎ) పెండి మిథిలిన్ బి) గ్లైఫోసిన్ సి) 2,4-D డి) అమ్మోనియా

15. అనుబంధ శ్వాస అవయవాలు గల చేప ( )
ఎ) నోయి చేప బి) షుగుర్ సి) నోయి మరియు షుగుర్ చేపలు డి) దుస్సెట్స్

16. నిమ్మలో గజ్జి తెగులు నివారణకు వాడు మందులు ( )
ఎ) కాపర్ ఆక్సిక్లోరైడ్ బి) స్ట్రెప్టో సైక్లిన్ సి) ఎ మరియు బి ల మిశ్రమము డి) కార్బండిజమ్


ACHIEVERS AGRICET ACADEMY

17. మొదటి పంట కోయక మునుపు రెండవ పంటను మొదటి పంట వరుసల్లో విత్తడాన్ని ( )

ఎ) రిలే సస్యవర్ధనము బి) బహుళ సస్యవర్ధనము

సి) అనుక్రామిక సస్యవర్ధనము డి) అంతర సస్యవర్ధనము

18. సుడిదోమను తట్టుకొను వరి రకము ( )

ఎ) స్వర్ణ బి) రాశి సి) సాంబామశూరి డి) చైతన్య

19. విత్తనోత్పత్తిలో కల్తీ మొక్కలు తీసివేయకున్నచో ( )

ఎ) బాహ్యస్వచ్ఛత తగ్గును బి) జన్యుస్వచ్ఛత తగ్గును సి) దిగుబడులు తగ్గును డి) ఇవేవి కాదు

20. గ్రుడ్డు దశలో ఆశించే పరాన్న జీవి ( )

ఎ) ట్రైకోడర్మా బి) ట్రైకోగ్రామా సి) ఎన్.పి.వి.వైరస్ డి) ఏదీకాదు

21. విత్తన నమూనా సేకరణలో వాడు పరికరము ( )

ఎ) ట్రయిర్ బి) బోర్నర్ డివైడర్ సి) ఎ మరియు బి డి) ఇవేవి కాదు

22. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయ వాతావరణ పరిస్థితులను బట్టి ఎన్ని మండలాలుగా విభజించారు ( )

ఎ) 4 బి) 9 సి) 7 డి) 12

23. ఆకును ఆశించు ఈపురుగు యొక్క పిల్ల పురుగులు తెల్లగా ఉండి, వెనుక భాగమున మైనముతో కప్పబడి కుచ్చుల తోకలు కలిగివుండును. ( )

ఎ) పొలుసుపురుగు బి) దూదేకుల పురుగు సి) ఎర్రనల్లి డి) పిండినల్లి

24. పెసర పంటలో పల్లాకు తెగులును వ్యాప్తిచేయు పురుగులు ( )

ఎ) తామర పురుగులు బి) చిత్త పురుగులు సి) తెల్లదోమ డి) పిండినల్లి

25. సర్టిఫైడ్ విత్తనానికి ఇచ్చు లేబుల్ యొక్క రంగు ( )

ఎ) పసుపు బి) తెలుపు సి) అజోర్ నీలం డి) ఆకుపచ్చ

26. బహువార్షిక పశుగ్రాస పంటకు ఉదాహరణ ( )

ఎ) అలసంద బి) పిల్లి పెసర సి) జనుము డి) నేపియర్ గడ్డి

27. వేరుశనగలో కాళహస్తి తెగులు దేనివల్ల వస్తుంది ( )

ఎ) వైరస్ బి) నులిపురుగులు సి) బ్యాక్టీరియా డి) శిలీంధ్రము

28. మిరప పంటలో పై ముడుత దేనివల్ల వస్తుంది ( )

ఎ) పేనుబంక బి) తామర పురుగులు సి) తెల్లనల్లి డి) ఎర్రనల్లి

29. జొన్న పంటలో నష్టం కలుగ చేయు మొవ్వ ఈగ శాస్త్రీయ నామం ( )

ఎ) ఎతెరిగోనా సాకాటా బి) కైలో పార్టెల్లస్ సి) ఓలిగోనికస్ ఇండికస్ డి) కోంటరీనియా సోర్గికోలా

30. మంచి నీటిలో ప్రవర్ధనం దేని ద్వారా చేస్తారు ( )

ఎ) టైగర్ బి) కట్ల సి) నీలకంఠ రొయ్య డి) ఏదీకాదు

31. అనాసపండు ప్రవర్ధనం దేని ద్వారా చేస్తారు ( )

ఎ) విత్తనం బి) కొమ్మంట్లు సి) పిలకలు డి) బడ్డింగ్

32. తైవాన్ హైబ్రిడ్ బొప్పాయి రకం ( )

ఎ) సూర్య బి) రెడ్ లేడీ సి) కో- 7 డి) పూసాడ్వార్ఫ్

33. మంటల హానితట్టుకొనే సజీవ శక్తిని కలిగివున్న చెట్టు. ( )

ఎ) టేకు బి) అవిసె సి) సీసం డి) సుబాబుల్

34. వరి విత్తనాలలో నిద్రావస్థను తొలగించుటకు ఉపయోగించే ఆమ్లము ( )

ఎ) గాఢ హైడ్రోక్లోరిక్ ఆమ్లం బి) గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లం సి) గాఢనత్రికామ్లం డి) నికోటిన్ ఆమ్లం

35. అతి శ్రేష్టమైన ఉన్ని నిచ్చు గొర్రెలలో ముఖ్యమైన జాతి ( )

ఎ) బళ్ళారి బి) నెల్లూరు సి) మాండ్ల డి) మెరినో

36. నీటిలోను, సిట్రిక్ ఆమ్లములోను కరగని ఎరువు ( )

ఎ) సింగిల్‌సూపర్‌ఫాస్ఫేటు బి) ట్రిపుల్‌సూపర్‌ఫాస్ఫేట్ సి) బేసిక్ స్లాగ్ డి) రాక్ ఫాస్ఫేటు



ACHIEVERS AGRICET ACADEMY

37. డి.ఎ.పి ఎరువులో నత్రజని పోషక శాతము ( )
ఎ) 46 బి) 18 సి) 60 డి) 16

38. పట్టు పురుగులను ఆకర్షించడానికి బంతి మొక్కలను ఎర పైరుగా చేస్తారు. ( )
ఎ) బాక్టీరియా బి) వైరస్ సి) శిలీంధ్రము డి) ప్రోటోజోవా

39. కొబ్బరిలో ఏ పురుగు నివారణకు వేరు ద్వారా క్రిమి సంహారక మందు పెట్టడాన్ని సిఫారసు చేస్తారు ( )
ఎ) కొమ్ము పురుగు బి) నల్ల ముట్టెపురుగు సి) ఎర్రముక్కు పురుగు డి) బి మరియు సి

40. ఈ పురుగులను ఆకర్షించడానికి బంతి మొక్కలను ఎర పైరుగా చేస్తారు. ( )
ఎ) శనగపచ్చ పురుగు బి) పొగాకు లద్దె పురుగు సి) కాండం తొలుచు పురుగు డి) ఎర్రగొంగళి పురుగు

41. సర్టిఫైడ్ విత్తనానికి మూలవిత్తనం ( )
ఎ) బ్రీడరు విత్తనం బి) ఫౌండేషన్ విత్తనం సి) న్యూక్లియస్ విత్తనం డి) రిజిష్టర్డ్ విత్తనం

42. చెఱకు పంటలో మైకోప్లాస్మా వలన కలిగే వ్యాధజ ( )
ఎ) అనాస కుళ్ళు బి) ఎర్రకుళ్ళు సి) కొరడా తెగులు డి) గడ్డిదుబ్బు తెగులు

43. చిక్కుడులో బూడిద తెగులు నివారణకు పిచికారి చేయవలసిన మందు ( )
ఎ) నీటిలో కరిగే గంధకం బి) మెటలాక్సిల్ సి) థైరామ్ డి) కాప్టాన్

44. భారత దేశంలో సహకార ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైనది ( )
ఎ) 1947 బి) 1904 సి) 2004 డి) 1954

45. సప్లయి, డిమాండ్ పరిమాణములు సమానముగా ఉన్నప్పుడు ఉండే ధరను ఈ విధముగా పిలుస్తారు ( )
ఎ) మార్కెట్ ధర బి) సహజ ధర సి) సగటు ధర డి) ఏదీకాదు

46. హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తిలో A మరియు B లైనులను ఏ నిష్పత్తిలో చేయాలి ( )
ఎ) 2:8 బి) 8:2 సి) 6:2 డి) 2:6

47. Long day మొక్కకు ఉదాహరణ ( )
ఎ) వరి బి) మొక్కజొన్న సి) గోధుమ డి) జొన్న

48. ఏ నూనెను వైమానిక రంగంలో కందెన (Lubricant) గా ఉపయోగిస్తారు ( )
ఎ) కుసుమ బి) వేరుశనగ సి) ఆముదము డి) ప్రొద్దుతిరుగుడు

49. గాలిలో 78 శృతము నత్రజని ఉన్నప్పటికి, పంటలకు యూరియా ఎరువు వేయడంలో గల ఉద్దేశ్యము ( )
ఎ) యూరియా ధర తక్కువ కాబట్టి బి) యూరియా వేయడం చాలా సులభము కాబట్టి
సి) గాలిలోని నత్రజని మొక్కలకు సరిపోదు కాబట్టి డి) గాలిలోని నత్రజనిని మొక్కలు పీల్చుకోలేవు కాబట్టి

50. మొక్కలతో పాటు సహజీవనము గడుపుతూ నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువు ( )
ఎ) నీలి ఆకు పచ్చనాచు (BGA) బి) అజోలా సి) అజటోబాక్టర్ డి) రైజోబియం

51. ఇన్‌సెక్టా తరగతికి చెందిన ప్రాణులకు సాధారణంగా ఉండు కాళ్ళజతలు ( )
ఎ) 5 బి) 4 సి) 3 డి) 6

52. ఈ క్రింది వాటి యొక్క లార్వా పురుగులు ప్రత్తిలో మొగ్గలు, పువ్వులోనికి చొరబడి నష్టపరచడము వలన గుడ్డిపూలు ఏర్పడతాయి ( )
ఎ) గులాబిరంగు పురుగు బి) శనగపచ్చ పురుగు సి) పొగాకు లద్దె పురుగు డి) మచ్చల పురుగు

53. చేపలలో గాలి తిత్తు వ్యాధి ఈ క్రింది కారకము వలన సంభవిస్తుంది ( )
ఎ) పరాన్నజీవులు బి) శిలీంధ్రము సి) బాక్టీరియా డి) వైరస్

54. ఉపాంత ఉత్పత్తి = ( )
ఎ) $\frac{\text{మొత్తం ఉత్పత్తి}}{\text{చరాంక ఉత్పత్తి}}$ బి) $\frac{\text{మొత్తం ఉత్పత్తిలో మార్పు}}{\text{చరాంక ఉత్పత్తిలో మార్పు}}$ సి) $\frac{\text{ఉత్పత్తివ్యాకోచత్వం}}{\text{సగటు ఉత్పత్తిఅ}}$ డి) ఏదీకాదు

55. కలెక్టర్ అను రకము ఈ క్రింది పంటకు సంబంధించినది ( )
ఎ) మామిడి బి) జామ సి) సపోట డి) రేగు



ACHIEVERS AGRICET ACADEMY

56. ట్రాక్టరు యొక్క ముందు మరియు వెనుక చక్రముల మధ్య దూరమును ఏమని అంటారు? ( )

ఎ) వీల్‌ట్రాక్ బి) గ్రౌండ్ క్లియరెన్స్ సి) వీల్ బేస్ డి) ఫ్రేము యొక్క ఎత్తు

57. APBN-1 ఒక ( )

ఎ) బహువార్షిక ధాన్యపు జాతి పచ్చిమేత బి) బహువార్షిక కాయజాతి పచ్చిమేత

సి) ఏకవార్షిక ధాన్యపు జాతి పచ్చిమేత డి) ఏకవార్షిక కాయజాతి పచ్చిమేత

58. ఈ చెట్ల నుండి సహజ అద్దకము పొందవచ్చును ( )

ఎ) అవిసె బి) ధిరిశెన సి) రేగు డి) మోదుగ

59. లేత ఆకులు పూర్తిగా తెల్లగా ఆ పోషక లోపముగా గుర్తించవచ్చును ( )

ఎ) జింక్ బి) నత్రజని సి) ఇనుము డి) కాల్షియం

60. గాలి మరలు పనిచేయటానికి కనిష్ట గాలివేగము కి॥మీ॥/గంటకు ( )

ఎ) 6 - 8 బి) 8 - 10 సి) 10 -12 డి) 12-14

ACHIEVERS AGRICET ACADEMY